# పుస్తక సమీక్ష

## సంగీత విజ్ఞాన పరిచయ గ్రంథం




**శాస్త్రీయ** సంగీతం మీద ఇష్టం, ఆసక్తి కనబరిచే వారి సంఖ్య ఇప్పుడు చాలా తక్కువగా ఉంటుంది. దీనికి కారణం ఆ విద్య అంత త్వరగా పట్టుబడక పోవడమే అనొచ్చు. శాస్త్రీయ సంగీతం మీద పుస్తకాలు, వ్యాసాలు రాసేవారి సంఖ్య తెలుగు రాష్ట్రాల్లో చాలా తక్కువ. సామల సదాశివ (హిందుస్థానీ సంగీతం మీద రాసిన 'స్వరలయలు'కు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది), కొడవటిగంటి రోహిణీ ప్రసాద్, నండూరి పార్థసారథి లాంటివాళ్లు వేళ్లమీద లెక్కించే సంఖ్యలో మాత్రమే మనకు కనిపిస్తారు. ఈ బాటలో నడుస్తూ సామల సదాశివ తనయుడు సామల రాజ వర్ధన్ తాను మూసీ పత్రికకు రాసిన వ్యాసాలను 'సంగీత సౌరభాలు' పేరుతో సంకలనంగా తీసుకువచ్చారు. ఈ పుస్తకం సంగీతానికి మూలమైన నాద ప్రసక్తితో మొదలవుతుంది. హిందూస్తానీ సంగీతాన్ని పరిచయం చేస్తుంది. ఆ తర్వాత బాలగంధర్వ, కుమార గంధర్వ, గంగూబాయి హంగల్, మల్లికార్జున్ మన్సూర్, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎం.ఎస్. సుబ్బులక్ష్మి, ఎం.ఎల్. వసంతకుమారి, ఉస్తాద్ అల్లాదియాఖాన్, ఉస్తాద్ బడేగులాం అలీ ఖాన్, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ తదితర భారతీయ సంగీత విద్వాంసుల జీవితాల వివరాలు, విశేషాలను రచయిత ఇందులో పొందుపరిచారు. సంగీత జ్ఞానాన్ని పొందాలనుకునే వారికి ఈ 'సంగీత సౌరభాలు' ఓ పాఠ్యగ్రంథంలా ఉపయోగపడుతుంది.

### సంగీత సౌరభాలు

**రచన:** సామల రాజవర్ధన్
**పేజీలు:** 380; **ధర:** రూ. 300
**ప్రతులకు:** ఫోన్: 96529 50959

## బుక్ షెల్ఫ్

### వశీకరణం (30 వెరైటీ కథలు)

**రచన:** ఎమ్బీయస్ ప్రసాద్
**పేజీలు:** 286;
**ధర:** రూ. 150
**ప్రతులకు:** నవోదయ బుక్ హౌస్
**ఫోన్:** 040– 24652387




### కుమార్తెకు ప్రేమతో– నాన్న




**రచన:** జాలాది రత్నసుధీర్
**పేజీలు:** 130;
**ధర:** రూ. 150
**ప్రతులకు:** ప్రముఖ పుస్తకాల దుకాణాలు
**ఫోన్:** 98494 18009

### చిగురించిన చెట్టు



**రచన:** జవేరియా
**పేజీలు:** 144;
**ధర:** రూ. 140
**ప్రచురణ:** పాలపిట్ట బుక్స్
**ప్రతులకు:** ఫోన్: 98487 87284

# పీవీ స్మృతి వనమాలిక



## తరువే గురువు

రావి చెట్టును అశ్వత్థ వృక్షం అని పిలుస్తారు. దీని శాస్త్రీయ నామం ఫైకస్ రెలిజియోస. ఎక్కువ కాలం పొడి వాతావరణం ఉండే ప్రాంతాల్లో రావి చెట్టు పెరుగుతుంది. ఇది 98 అడుగుల ఎత్తు వరకు ఎదుగుతుంది. రావి మాను చుట్టుకొలత విస్తీర్ణం భారీగా ఉంటుంది. మాను వైశాల్యం దాదాపు మూడు చదరపు మీటర్ల వరకూ పెరుగుతుంది. రావి ఆకు హృదయాకారంలో దళసరిగా ఉంటుంది. ఎండబెట్టిన రావి కొమ్మల భస్మాన్ని ఆయుర్వేద వైద్యంలో ఉపయోగిస్తారు.

గౌతమ బుద్ధుని కాలం నుంచి ఈ రావి చెట్టు ప్రస్తావన చరిత్రలో విన్నాం. రాకుమారుడైన గౌతముడు బీహార్‌లోని గయ సమీపంలో నిరంజనా (ఇప్పుడు ఫల్గూ) నది తీరంలో ఉన్న ఓ రావి చెట్టు కింద ధ్యానం చేసిన సందర్భంలో జ్ఞానోదయం అయిందని చరిత్ర చెబుతున్నది. అప్పటినుంచి ధర్మ ప్రచారానికి పూనుకుంటాడు. బుద్ధగయలో ఓ పురాతనమైన రావి చెట్టు ఉంది. గౌతమ బుద్ధుడు ధ్యానం చేసి జ్ఞానాన్ని పొందిన రావి చెట్టు అదేనని కొందరు చెబుతారు. అందుకే బౌద్ధ విహారాలలో రావి మొక్కలు నాటే సంప్రదాయం ఉంది.

నవగ్రహ వృక్షాలలో రావి చెట్టును బృహస్పతికి ప్రతిరూపంగా భావిస్తారు. బృహస్పతి అంటే 'గురువు' అని అర్థం చేసుకోవాలి. గురువు అను గ్రహం ఉంటేనే మనకు విద్యాబుద్ధులు అబ్బుతాయి. చాలా దేవాలయాల్లో రావి చెట్టును పెట్టుకోవడం ఒక ఆనవాయితీ. ఈ రావి చెట్టు కాండానికి పసుపు, కుంకుమ పూసిన దారాన్ని .. మంత్రం జపిస్తూ కట్టడం కూడా కనిపిస్తుంది. ఈ విధంగా చేయడం వల్ల కుటుంబం అంతా క్షేమంగా ఉంటుందని నమ్మకం. వినాయక చవితి నాడు పత్రిలో భాగంగా పూజ కోసం రావి పత్రాలను వినియోగిస్తారు.

**- ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, పీవీ కూతురు**

### అది ఎవరు?

(...13వ పేజీ తరువాయి)

#### సమాధానం

రేఖ నిజంగా సూసైడ్ చేసుకొంటే, గన్‌సౌండ్ వచ్చాక కూడా క్యాసెట్‌లో రీల్ పూర్తయ్యేవరకు కూడా అలాగే రికార్డింగ్ జరిగేది. పోలీసులు ఆ రికార్డింగ్ వినాలంటే క్యాసెట్‌ను బ్యాక్‌కు రివైండ్ చేసి ముందునుంచి వినాల్సివచ్చేది. అయితే, రుద్ర టీమ్ టేప్‌రికార్డర్‌ను ఆన్ చేయగానే ముందునుంచి వాయిస్ వినబడింది. అంటే, ఎవరో క్యాసెట్‌ను రివైండ్ చేసి పెట్టారు. ఈ చిన్న లాజిక్ మిస్ అయిన సుదర్శనం అలా దొరికిపోయాడు. ఆస్తి కోసం తానే రేఖను చంపి మార్ఫింగ్ వాయిస్‌తో క్యాసెట్ రికార్డు చేసినట్టు సుదర్శనం ఆ తర్వాత విచారణలో చెప్పాడు.